ప్రజల కోసమే నా తపన
ప్రజా తీర్పును శిరసా వహిస్తా..
నియోజకవర్గ స్థాయి ఆత్మీయ సమావేశంలో సండ్ర
ఎప్పుడూ అందుబాటులో ఉంటా- ఎంపీ బండి

# ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా..

వేంసూరు, డిసెంబర్ 17: గెలిచినప్పుడు పొంగిపో లేదు.. ఓడినప్పుడు కుంగిపోను.. ప్రజాతీర్పును శిరసా వహిస్తా... అధికారంలో ఉన్నా లేకున్నా సత్తుపల్లి నియో జకవర్గ ప్రజల కోసమే వారి వెంటే నేనుంటానని సత్తు పల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. ఆదివారం మండలంలోని కందుకూరు గ్రామంలో రాజ్య సభ సభ్యుడు బండి పార్థసారథిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వ హించిన నియోజకవర్గ స్థాయి ముఖ్యకార్యకర్తల ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సండ్ర మాట్లాడుతూ నియోజకవర్గస్థాయిలో కార్యకర్తలు అందరూ నిస్వార్థంగా పనిచేశారని, వారి గురించి ఎంత చెప్పినా తక్కువే అన్నారు. దురదృష్టవశాత్తు తాను ఓడి పోయానని, రాష్ట్రంలో మనం అధికారం కోల్పోయామ న్నారు. బీఆర్ఎస్‌కు ఒడిదుడుకులు కొత్త కాదని, రానున్న రోజుల్లో పార్లమెంట్ ఎన్నికల రూపంలో పరీ క్షలు రాబోతున్నాయన్నారు. కేసీఆర్ పాలనలో ఎన్నో విజయాలు సాధించామని, అయినప్పటికీ కాంగ్రెస్‌ను



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే సండ్ర, పక్కన ఎంపీ బండి

ప్రజలు నమ్మి అవకాశం ఇచ్చారన్నారు. రానున్న రోజుల్లో కూడా ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానన్నారు.

**కార్యకర్తలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటా- రాజ్యసభ సభ్యుడు బండి పార్థసారథిరెడ్డి**

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు తాను రాజకీయాల్లోకి వచ్చానని, సత్తుపల్లి నియోజకవర్గ పరి ధిలో ప్రతి కార్యకర్తకు అండగా నిలుస్తూ ఎల్లప్పుడూ మీ వెంటే ఉంటానని రాజ్యసభ సభ్యుడు బండి పార్థ సారథిరెడ్డి అన్నారు. జయపజయాలు సాధారణమని, ఓటమి లోనే గెలుపును చూస్తూ ముందుకు వెళ్లాలన్నారు. సండ్ర ఎలాంటి వ్యక్తి తాను దగ్గ రగా చూశానని, ఎవ్వరూ అధైర్యపడాల్సిన పని లేదన్నారు. రానున్న ప్రతి ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా ఇప్పటి నుంచే కార్యాచరణ ఏర్పాటు చేసుకొని పనిచేద్దామన్నారు. సమావే శంలో డీసీఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు, వేంసూరు, పెనుబల్లి ఎంపీపీలు పగుట్ల వెంకటే శ్వరరావు, లక్కినేని అలేఖ్య, కల్లూరు, పెనుబల్లి జడ్పీటీసీలు అజయ్‌బాబు, మోహన్‌రావు, వేంసూరు, కల్లూరు, పెనుబల్లి మండలాల అధ్యక్షులు పాలా వెంక టరెడ్డి, పాలెం రామారావు, కనగాల వెంకటరావు, డీసీ సీబీ డైరెక్టర్ గొర్ల సంజీవరెడ్డి, సీడీసీ డైరెక్టర్ పుచ్చకా యల శంకర్‌రెడ్డి, నాయకులు కంటె వెంకటేశ్వరరావు, గంగవరపు వెంకటేశ్వరరావు, మండదపు అశోక్‌కు మార్, రామకృష్ణ, పెనుబల్లి మండల కార్యదర్శి భూక్యా ప్రసాద్, పెనుబల్లి మాజీ ఏఎంసీ చైర్మన్ చెక్కిలాల లక్ష్మ ణరావు, పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు పునఃశ్చరణ తరగతులు

వైరాటౌన్, డిసెంబర్ 17: మధిర డివిజన్ పరిధిలోని ప్రభుత్వ షెడ్యూల్ కులాల బాలుర, బాలికల ప్రత్యేక వసతి గృహాల్లో పదో తరగతి విద్యనభ్యసిస్తున్న విద్యార్థు లకు ప్రేరణ తరగతులను ఆది వారం వైరా ప్రభుత్వ బాలికల వసతిగృహంలోనిర్వహించారు. మధిర డివిజన్ ఏసీడీవో కొత్తా వెంకటేశ్వరరావు, జిల్లా షెడ్యూల్ కులాల ఉపసంచాలకులు కస్తాల సత్యనారాయణ మాట్లాడుతూ ఈ కార్యక్ర మాన్ని పదో తరగతి విద్యార్థులు అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.



పునఃశ్చరణ తరగతులు ప్రారంభిస్తున్న 'కొత్తా'

## మున్నూరు కాపుసంఘం వనసమారాధన

తల్లాడ, డిసెంబర్17: తల్లాడలోని గుంటుపల్లి శ్యాంప్రసాద్ మామిడితోటలో మున్నూరు కాపుసంఘం వనసమారాధన ఆదివారం నిర్వహించారు. సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆకుల గాంధీ మాట్లాడుతూ మున్నూరు కాపుసంఘం అందరూ ఐక్యంగా ఉండాలన్నారు. రాజకీయాల్లో రాణించాలని ఆకాంక్షించారు.

## ఎమ్మార్పీఎస్ అడ్‌హక్ కమిటీ ఎన్నిక

పెనుబల్లి, డిసెంబర్ 17: ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల మండల కమిటీల ఆధ్వర్యంలో ఆదివారం వీఎం బంజరలో అరుణోదయ మెరిట్ స్కూల్‌లో ఎమ్మా ర్పీఎస్ నాయకుడు జొన్నలగడ్డ వెంకటేశ్వరరావు అధ్యక్షతన నూతన అడ్‌హక్ కమి టీను ఎన్నుకున్నారు. మండల గౌరవ సలహాదారుడిగా జజ్జరపు పుల్లయ్య, మరకాల శ్రీను, తేళ్లూరి ఆంజనేయులు, మరకాల వెంకటేశ్వరరావు, గొల్లమందల పిరయ్య, మండల కన్వీనర్‌గా జొన్నలగడ్డ రామకృష్ణ, ఉపాధ్యక్షులుగా తుంగా వెంకటేశ్వర రావు, కొలికపోగు ప్రభు, మందాల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శులుగా కొలికపోగు రామకృష్ణ, చావా పుల్లారావు, సగ్గుర్తి బాలరాజు, తుంగా మోహన్‌రావుతో పాటు, మరికొంతమంది కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.

## కోటమైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

కారేపల్లి, డిసెంబర్ 17: మండలంలోని ఉసిరికాయలపల్లి కోటమైసమ్మ ఆల యంలో ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించారు. ఆలయ పూజారి కొత్తలంక కైలాసశర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి అభిషేక, గోత్రనామ పూజలు చేసి భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.

## అయ్యప్ప మాలధారుల ఇరుముడి

సత్తుపల్లి టౌన్, డిసెంబర్ 17: పట్టణంలోని లలితకుమారి ఆస్పత్రి రోడ్‌లోని ఆంజనేయ స్వామి ఆలయంలో సత్తుపల్లి కళాకారుడు సాయి శ్రీనివాస్ ఇరుముడి కార్యక్రమం ఆదివారం జరిగింది. కార్యక్రమానికి ఎమ్మెల్యే మట్టా రాగమయి హాజరై పూజలు చేసి అనంతరం అయ్యప్పల ఆశీర్వాదం తీసుకున్నారు.

## చదవడం అలవాటుగా మార్చుకోవాలి

సత్తుపల్లి టౌన్, డిసెంబర్ 17: చదవడం పరీక్షల సమయంలో అవసరం కోసం మాత్రమే కాదని, ఇది ఒక అలవాటుగా మారాలని వ్యక్తిత్వ వికాస బోధకులు, విశ్వ శాంతి విద్యాలయం ప్రిన్సిపాల్ పసుపులేటి నాగేశ్వరరావు అన్నారు. సత్తుపల్లి నియో జకవర్గంలో ప్రభుత్వ వసతి గృహాల్లో చదువుతున్న పదోవ తరగతి విద్యార్థులు ఉన్న తంగా ఎదగడం, ఉత్తమ మార్కులు సాధించడం ఎలా అనే అంశంపై ఆదివారం మోటివేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ డిప్యూటీ డైరె క్టర్ కస్తాల సత్యనారాయణ, అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ, పెను బల్లి, వేంసూరు, కల్లూరు మండలాలకు చెందిన వసతిగృహాల సంక్షేమ అధికారులు వెంకటేశ్వరరావు, కృష్ణ, దారుగా, బీ శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ మధురబాయికి నివాళి

పెనుబల్లి, డిసెంబర్17: మండలంలోని మండలపాడు మాజీ సర్పంచ్ సోమ రాజు మధురబాయి అనారోగ్యంతో ఆదివారం మృతిచెందారు. విషయం తెలుసు కున్న మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఆమె మృతదేహాన్ని సందర్శించి నివాళి అర్పించి ఆమె కుమారుడు, సోమరాజు శివరాంప్రసాద్‌ను పరామర్శించారు.

## కష్టపడి చదవండి.. ఫలితాలు సాధించండి

సత్తుపల్లి రూరల్, డిసెంబర్ 17: హాస్టళ్లలో ఉండి చదివే పదో తరగతి విద్యార్థులు కష్టపడి చదివి ఫలితాలు సాధించాలని సోషల్ వెల్ఫేర్ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ అన్నారు. ఆదివారం సత్తుపల్లిలోని ఇంటిగ్రే టెడ్ బాలికల వసతిగృహంలో డివి జన్‌లోని ఎస్సీ బాలుర, బాలికల వసతిగృహాల్లో టెన్త్ చదివే విద్యార్థు లకు పునఃశ్చరణ తరగతులు నిర్వ హించారు. ఏఎస్‌ఈడీవో పీ లక్ష్మీనారాయణ, సంక్షేమ అధికారులు బజ్జూరి వెంకటే శ్వరరావు, స్టాలిన్, దారుగాబీ, శ్రీనివాస్, సుశీల, సీహెచ్ కృష్ణ, శ్రీనివాసరావు, వ్యక్తిత్వ వికాస నిపుణులు పీ నాగేశ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డిప్యూటీ డైరెక్టర్ కస్తాల

## గణపతి ఆలయంలో తుమ్మల ప్రత్యేక పూజలు

సత్తుపల్లి, డిసెంబర్ 17: పట్టణశివారులోని గణపతి ఆల యంలో రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు శని వారం రాత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలిసారిగా సత్తుపల్లి రావడంతో మంత్రి హోదాలో ఆయన స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత అర్చకులు తుమ్మలకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందజేశారు.



పూజలు చేస్తున్న మంత్రి తుమ్మల

## హనుమాన్ ఆలయంలో ఎమ్మెల్యే పూజలు

సత్తుపల్లి, డిసెంబర్ 17: పట్టణంలోని హనుమాన్‌నగర్‌లోని ఆంజనేయస్వామి ఆలయంలో ఎమ్మెల్యే మట్టా రాగమయి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యేను స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్ర మంలో గాదె చెన్నారావు, నాని, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## ఫారెస్టు అధికారులపై చర్యలు తీసుకోండి

సత్తుపల్లి రూరల్, డిసెంబర్ 17: గిరిజనులపై దౌర్జన్యానికి దిగుతున్న ఫారెస్టు అధి కారులపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే మట్టా రాగమయికి ఆదివారం పోడుదా రులు వినతిపత్రం అందజేశారు. మండలంలోని చెరుకుపల్లి పంచాయతీ తుమ్మలన గర్‌కు చెందిన పోడుదారులు 40 ఏళ్లుగా సాగుచేసుకుంటున్న భూములు ఫారెస్టు అధికారులు దౌర్జన్యంగా చొరబడి ఇబ్బందులు పెడుతున్నారని విన్నవించారు. స్పందించిన ఆమె సమస్య పరిష్కారానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు.

## నిరుపేద కుటుంబానికి బియ్యం అందజేత

కొణిజర్ల, డిసెంబర్17: మండలంలోని మల్లుపల్లి గ్రామానికి చెందిన మాలోత్ శ్రీను ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న మల్లుపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు ఆదివారం క్వింటా బియ్యాన్ని అందజేశారు.

## నేడు విద్యుత్ వినియోగదారుల సదస్సు

కారేపల్లి, డిసెంబర్ 17: మండలంలోని కారేపల్లి క్రాస్‌రోడ్‌లోని విద్యుత్ సబ్‌స్టే షన్‌లో సోమవారం ఉదయం పదిన్నర గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ వినియోగదారుల సదస్సు నిర్వహిస్తున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ విజయ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## పేద విద్యార్థికి ఆర్థిక సాయం

వైరాటౌన్, డిసెంబర్17: వైరాకు చెందిన కొడుమూరి శ్రీనివాస తేజ ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకొని 'మేమున్నాం స్వచ్ఛంద సంస్థ' ప్రతినిధి గంధం భావన, వెన్నెల రూ.70వేల చెక్కును శ్రీనివాసతేజకు ఆదివారం అందజేశారు.

## జాతీయ కరాటే పోటీల్లో హర్షిత్ ప్రతిభ

సత్తుపల్లి, డిసెంబర్ 17: ఇటీవల విజయవాడలో జరిగిన 14వ నేషనల్ కరాటే చాంపియన్‌షిప్ 2023లో పట్టణంలోని టాలెంట్ స్కూల్‌లో 4వ తరగతి చదువు తున్న హర్షిత్ ప్రతిభ కనబర్చి ద్రోణాచార్య అవార్డు సాధించాడని పాఠశాల కరస్పాం డెంట్ పులి శ్రీనివాసరావు ఆదివారం తెలిపారు. హర్షిత్ 4వ కట్టా విభాగంలో ప్రథ మస్థానం సాధించి కప్‌తో పాటు మెడల్ సాధించినట్లు తెలిపారు.

## మమత ఆస్పత్రికి అవయవదానం

వైరాటౌన్, డిసెంబర్17: సత్తుపల్లికి చెందిన లయన్స్ క్లబ్ గ్లోబ్ అంబాసిడర్ దారా కృష్ణారావు మాతృమూర్తి మహాలక్ష్మి (84) ఆదివారం మృతిచెందారు. ఆమె అవయ వాన్ని మమత ఆస్పత్రికి దానం చేశారు. చింతలపూడి వెంకటేశ్వరరావు, దారా కృష్ణా రావు, కృష్ణయ్య, జగన్మోహన్‌రావు, పమ్మి రాజు పాల్గొన్నారు.


### ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వైరా బ్రాంచ్ వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **బాణోత్ శివలాల్, వయస్సు** : 38సం॥ లు, **వృత్తి** : వ్యాపారం, తండ్రి : బాణోత్ రాంచంద్, **నివాసం** : ఇ.నెం. 12-3-158/807, సాయిబాబా దేవాలయం దగ్గర, దానవాయిగూడెం, ఖమ్మం నగరం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించు కున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 5రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

**షెడ్యూలు ఆస్తి :**

ఖమ్మం రిజిస్ట్రేషన్ జిల్లా మరియు సబ్ జిల్లా, ఖమ్మం జిల్లా ప్రజా పరిషత్, ఖమ్మం అర్బన్ రెవిన్యూ మండలం, ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని మల్లెమడుగు రెవిన్యూ సర్వే నెం. 219/అ, 221/ఆ, 220/అ మరియు 221/అ మింజుమలే, ఖాళీ స్థలము - Part of Plot No. (39). **డాక్యుమెంట్ నెంబర్ : 14981/2022,** విస్తీర్ణము :100.00 చ॥గ॥ = 83.61చ॥మీ॥ గల ఈ విక్రయాస్తినకు సరిహద్దులు : **తూర్పు** : ప్లాటు నెం. 46, **పడమర** : ప్లాట్ నెం. 39 పార్ట్, **ఉత్తరం** : 30 అడుగుల వెడల్పు గల ప్రపోజుడ్ రోడ్డు, **దక్షిణము** : ప్లాటు నెం. 40.

**జి.హరేందర్ రెడ్డి**
అడ్వకేట్, ఖమ్మం., సెల్ : 9848022542

### ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వైరా బ్రాంచ్ వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **మాలోత్ పద్మ, వయస్సు** : 35సం॥ లు, భర్త : లక్ష్మణ్, **వృత్తి** : గృహిణి, **నివాసం** : వెంకటయ్య తండ గ్రామం, చంద్రుగొండ మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించు కున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 5రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

**షెడ్యూలు ఆస్తి :**

ఖమ్మం అష్యూరెన్సుల రిజిస్ట్రారు మరియు కూసుమంచి (లోగా ఖమ్మం రూరల్) సబ్ రిజిస్ట్రారు వారి అధికార పరిధిలోని, ఖమ్మం జిల్లా ప్రజాపరిషత్, రఘునాథపాలెం (లోగా ఖమ్మం అర్బన్) రెవిన్యూ మండలం యం. చింతగుర్తి గ్రామపంచాయితీ ఏరియాలోని యం.చింతగుర్తి రెవిన్యూ గ్రామ సర్వే నెంబర్లు : 275/ఆ/2, 274/అ/2, 272/ఆ, 275/ఆ/3, 275/అ/1, 275/ఆ/1, 272/అ, 274/అ/1, 273/ఆ మరియు 273/అ మిం.లే. ప్లాటు నెం. 70, **డాక్యుమెంట్ నెంబర్ : 2149/2018,** విస్తీర్ణము : 265.50 చ॥గ॥ = 221.99 చ॥మీ॥ గల స్థిరాస్థినకు హద్దులు : **తూర్పు** :ఇతరుల భూమి , **పడమర** : 30 అడుగుల వెడల్పు గల రోడ్డు, **ఉత్తరం** : ప్లాట్ నెంబరు : 69, **దక్షిణము** : ప్లాటు నెం. 151 మరియు 71.

**జి.హరేందర్ రెడ్డి**
అడ్వకేట్, ఖమ్మం., సెల్ : 9848022542

### ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వైరా బ్రాంచ్ వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **తెనాలి దుర్గ, వయస్సు** : 43సం॥ లు, భర్త : వెంకటేశ్వరరావు, **వృత్తి** : గృహిణి, **నివాసం** : ఇ.నెం. 7-280/F, ఇందిరానగర్, వైరా పట్టణము, వైరా మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించు కున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 5రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

**షెడ్యూలు ఆస్తి :**

ఖమ్మం జిల్లా రిజిస్ట్రారు వారి యిలాఖా, వైరా సబ్ రిజిస్ట్రారు వారి అధికార పరిధిలో ఖమ్మం జిల్లా వైరా మండల పరిషత్, వైరా మున్సిపాలిటిలో చేరిన సోమవారం (వైరా) రెవిన్యూ గ్రామంలోని సర్వే నెంబర్లు : 83/ఇ, 83/ఊ లో చేసిన ప్లాటు నెంబరు : 18 లో విస్తీర్ణము : 146.50 చ॥గ॥ ఇందుకు సమానమగు 122.50 చ॥మీ॥, **డాక్యుమెంట్ నెంబర్ : 2378/2018,** మరియు సదరు స్థలములో నిర్మింపబడి వున్న 7-280/F/A, నెంబరు గల గడ్డికప్పు గల ఇల్లు, గడ్డి కప్పు నిర్మాణ వైశాల్యం 100 చ॥అ॥, సమస్త పిట్టింగ్స్ ఫిక్చర్స్ సహితంగా గల స్థిరాస్తి, ఇంటి నిర్మాణ వయస్సు : 30సం॥లు, వార్షిక అద్దె విలువ : 06,000/- లు గల స్థిరాస్తినకు హద్దులు : **తూర్పు** : బొగ్గుల లక్ష్మారెడ్డి గారి తాలూకు భూమి, **దక్షిణము** : మీ అనగా తెనాలి దుర్గ గారి 7-280/F నెంబరు గల ఇల్లు, **పడమర** : మున్సిపాలిటి వారి రోడ్డు, **ఉత్తరం** : ప్లాటు నెం. 15స్థలము

**జి.హరేందర్ రెడ్డి**
అడ్వకేట్, ఖమ్మం., సెల్ : 9848022542

### ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వైరా బ్రాంచ్ వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **బోడా నాగమణి వయస్సు** : 36సం॥ లు, భర్త : నాగేశ్వరరావు, **నివాసం** : ఇ.నెం. 4-25, రాజ్యాతండ గ్రామం, కొణిజర్ల మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించు కున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 5రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

**షెడ్యూలు ఆస్తి :**

ఖమ్మం జిల్లా రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, వైరా సబ్ రిజిస్ట్రార్ వారి అధికార పరిధిలో ఖమ్మం జిల్లా పరిషత్ కొణిజర్ల మండల పరిషత్ రాజ్యతండా గ్రామపంచాయితీలో చేరిన అమ్మపాలెం గ్రామరెవిన్యూ రికార్డుకు చెందిన రాజ్యతండా గ్రామములో గల నివేశన స్థలము విస్తీర్ణము : 82.6 చ॥గ॥ = 69.06 చ॥మీ॥, **డాక్యుమెంట్ నెంబర్ : 2091/2023,** అందు గల ఇంటి నెం. 3-82 గా గల ఎ సిసి గృహము నిర్మాణ వైశాల్యం 120.00 చ॥అ॥, అట్టి గృహము యొక్క వయస్సు : 10సం॥లు, వార్షిక అద్దె రూ. 12,000/- ఇట్టి గృహసంహిత నివేశన స్థలమునకు హద్దులు :**తూర్పు** : గ్రామపంచాయితీ రోడ్డు, **పడమర** : గ్రామపంచాయితీ రోడ్డు, **ఉత్తరము** : బోడ రమేష్ గారి గృహము, **దక్షిణము** : గ్రామపంచాయితీ రోడ్డు.

**జి.హరేందర్ రెడ్డి**
అడ్వకేట్, ఖమ్మం., సెల్ : 9848022542

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

**WANTED**

jobs Apply Now!

★రామకృష్ణ గ్రూపు (A.P, న్యూఢిల్లీ No.1)
శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషంట్ల సేవకు ఇంటి/వంటపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గం.ల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5వేలు కమీషన్. 9281452762, 9515108830.
NT-314474

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.